## ఎస్సీ,ఎస్టీ వేధింపుల కేసులపై డీఎస్పీ విచారణ

- స్థానిక పోలీసులతో కలసి సంఘటనా స్థలాల్లోనే ఆరా..!



పెద్దపేటలో బాధితురాలిని విచారిస్తున్న డీఎస్పీ రామకృష్ణుడు

**యాడికి(తాడిపత్రి), డిసెంబరు6,ప్రభాతవార్త**

యాడికి మండలంలో ఇటీవల చోటు చేసుకున్న ఎస్సీ,ఎస్టీ వేధింపుల కేసులపై డీఎస్పీ రామకృష్ణుడు శుక్రవారం రాత్రి విచారణ చేపట్టారు. రాయల చెరువులోని చందన రైల్వే గేటు వద్ద గత నెల 6న లక్షుంపల్లికి చెందిన చలమారెడ్డి తమ కులాన్ని దూషిస్తూ...తమ కులంలో ఎవరు చనిపోయినా సామాజిక మాధ్యమాల్లో పెడుతున్నామంటూ ద్వేషంతో మాట్లాడాడని, స్మశానవాటిక సమస్యపై తాము హైకోర్టుకు పోవడంతోనే ఆయన ఇలా కులాన్ని దూషిస్తూ మాట్లాడుతున్నాడని పెద్దపప్పూరుకు చెందిన ఎట్టి నాగరాజు చేసిన ఫిర్యాదు మేరకు గత నెల 26న చలమారెడ్డిపై ఎస్సీ,ఎస్టీ వేధింపుల కేసు నమోదు చేసిన విషయం విదితమే. ఈ విషయంపై ఫిర్యాదుదారుడు నాగరాజును చందన గేటు వద్దకు పిలిపించుకొని సంఘటన జరిగిన తీరును డీఎస్పీ విచారించారు. అనంతరం పెద్దపేట ఎస్సీ కాలనీలో గత నెల 19 చోటు చేసుకున్న వ్యక్తిగత దుర్భాషలతో కూడిన కుల దూషణపై బాధితురాలు అంజనమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో గత నెల 20న పెద్దపేటకు చెందిన రంగస్వామి, సుదర్శన్, జయరాముడు, నాగార్జునలపై నమోదు చేసిన ఎస్సీ, ఎస్టీ వేధింపుల కేసుపై కూడా డీఎస్పీ విచారించారు. ఎస్సీ కాలనీలో సంఘటన జరిగిన చోటనే బాధితురాలిని, పరిసర ప్రాంతాల వారిని ఆయన విచారించి వివరాలు సేకరించారు. తనను కులం పేరుతో దూషించడమే గాక నీచమైన పదజాలంతో అవమానించారని బాధితురాలు డీఎస్పీకి వివరించారు. డీఎస్పీ వెంట సీఐ ఈరన్న, ఎస్సై వెంకటరమణ, ఏఎస్సై వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**తాడిపత్రిటౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త**



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న బిజెపి నాయకులు

బిజెపి ఎస్సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మందాల శివ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శివ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పోరాటం చేసిన మహనీయుడని ఆయన సేవలను బావితరాలకు తెలియచేయాల్సిన అవసరం వుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గురురాజు, మోసే బ్రహ్మయ్య, గిరి, తదితరులు పాల్గొన్నారు.

## కెపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

పట్టణంలోని కెపిఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో శుక్రవారం అనంతపురంలోని హౌసింగ్‌బోర్డుకాలనీకి చెందిన రేష్మ అనే మహిళకు కెపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందచేశారు. రేష్మ భర్త సయ్యద్‌బాషకు కుడికాలుకు గాయం కావడంతో డాక్టర్‌ను సంప్రదించగా కాలు తీసివేయాలని చెప్పడం జరిగిందన్నారు. ఆమెకు ముగ్గురు సంతానం వున్నారు. భర్త మంచంపై వుండడంతో ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు. 4 నెలల నుండి ఇంటి అద్దె కూడా కట్టలేక తినడానికి కష్టంగా వుందని మూడు రోజుల క్రితం ఫోన్ ద్వారా విషయం తెలియపరిచారు. దీంతో తాడిపత్రి పట్టణంలోని కెపిఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో ఆమెకు ఆర్థిక సాయం అందించడంతో పాటు నిత్యావసరసరుకులు అందచేశారు. వారికి సహాయం చేయడానికి వచ్చిన దాతలకు సంస్థ తరుపున ధన్యవాదాలు తెలియచేశారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**తాడిపత్రిటౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

గ్రామస్థాయిలో భూముల సమస్యలను పరిష్కరించే ప్రాథమిక ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ నెల 6 నుండి జనవరి 8వతేదీ వరకు తాడిపత్రి మండలంలో నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ రజాక్‌వలి తెలిపారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో భూ వివాదాలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఈ రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా 6న ఊరు చింతల, తలారిచెరువు, 7న బోడాయిపల్లి, వెలమకూరు. 10న వెంకటరెడ్డిపల్లి, కావేరిసముద్రం, 11న బోగసముద్రం, 12న సజ్జలదిన్నె, 13న ఆలూరు. 17న బొందలదిన్నె, ఆలూరు. 18న వీరాపురం, హుసేనాపురం, 19న సీతారాంపురం, ఇగుడూరు. 20న గంగాదేవిపల్లి, పులిప్రొద్దుటూరు. 21న బ్రాహ్మణపల్లి, 24న కోమలి, 26న పెద్దపొలమడ, 27న చిన్నపొలమడ, 28న నందలపాడు, జనవరి 2న జంబులపాడు, చల్లవారిపల్లి, 3న చుక్కలూరు. 4న దిగువపల్లి, 7న గన్నె వారిపల్లి గ్రామసచివాలయాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ మేరకు 22ఏ భూ అక్రమణలు, ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించి బాధిత రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోలన్నారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి గ్రామోత్సవం

**యాడికి, డిసెంబర్ 6 ప్రభాతవార్త**



మండలంలోని రాయలచెరువు గ్రామంలో శుక్రవారం శ్రీఅయ్యప్ప స్వామి గ్రామోత్సవాన్ని మాల దారుల, భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు గోపి, గురుస్వామి మద్దిలేటిస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఉత్సవ మూర్తిని ప్రత్యేక వాహనంలో వుంచి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. అయ్యప్పస్వామి భక్తి కీర్తనలను స్తుతిస్తూ మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో మాలదారులు నృత్యాలు చేశారు. చిన్నారులు ప్రత్యేక వాహనానికి అటు ఇటు దీపాలను వెలిగించి ఊరేగింపులో పాల్గొనడం విశేషం.

## వివాహవేడుకలో పాల్గొన్న రమేష్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

తాడిపత్రి సమీపంలోని పుట్లూరురోడ్డులో వున్న ఎఎన్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం జరిగిన వివాహ వేడుకకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే నూతన గృహప్రవేశం కార్యక్రమంలో రమేష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేలంపాటలో దేవస్థానానికి పెరిగిన ఆదాయం



వేలం నిర్వహిస్తున్న దృశ్యం

**తాడిపత్రిరూరల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

మండలంలోని ఆలూరుకోనలో తలనీలాలు ప్రోగు చేసుకొనుహక్కు, కళ్యాణమండపం, వసతిగదులు, గెస్ట్‌హౌస్ నిర్వహణ, టెంకాయలు, పూజాసామాగ్రి, కూల్‌డ్రింక్స్, ఫోటోలు, బొమ్మలు అమ్ముకొను హక్కు, పార్కింగ్ రుసుము వసూలు చేసుకొను హక్కు, హోటల్ నిర్వహించుకొను హక్కుకు సంబంధించి శుక్రవారం ఆలూరుకోనలోని శ్రీరంగనాథస్వామి దేవస్థానం ఆవరణలో పర్యవేక్షణ అధికారి ఎంవి సుబ్రమణ్యం, ఆలయ ఇఒ రామాంజినేయులు ఆధ్వర్యంలో బహిరంగవేలం నిర్వహించారు. ఇందులో భాగంగా ఏడాది కాలానికి తలనీలాల సేకరణకు సంబంధించి ఎం.రంగప్రసాద్ అనే వ్యక్తి 7,35,000 రూపాయలకు దక్కించుకున్నారు. వసతిగదులకు సంబంధించి ఎ.చెన్నకేశవ అనే వ్యక్తి 2,60,000 రూపాయలకు, టెంకాయలు, పూజాసామాగ్రి అమ్మకం కొరకు సి.మల్లయ్య అనే వ్యక్తి 3,82,000 రూపాయలకు, వాహనాల పార్కింగ్ రుసుము వసూలుకు సంబంధించి రాజ అనే వ్యక్తి 1,12,000 రూపాయలకు, హోటల్ నిర్వహణకు సంబంధించి లక్ష్మీదేవి అనే మహిళ 31,000 రూపాయలకు వేలం దక్కించుకున్నారు. గతంలో తలనీలాలు ప్రోగు చేసుకొనుహక్కు, కళ్యాణమండపం, వసతిగదులు, గెస్ట్‌హౌస్ నిర్వహణ, టెంకాయలు, పూజాసామాగ్రి, కూల్‌డ్రింక్స్, ఫోటోలు, బొమ్మలు అమ్ముకొను హక్కు, పార్కింగ్ రుసుము వసూలు చేసుకొను హక్కు, హోటల్ నిర్వహించుకొను హక్కుకు సంబంధించి నిర్వహించిన వేలంలో 14,16,000 రూపాయలు రాగా ప్రస్తుతం వాటికి నిర్వహించిన వేలంలో 15,20,000 రూపాయల ఆదాయం సమకూరింది. గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుతం నిర్వహించిన వేలంలో దేవస్థానానికి 1,04,000 రూపాయల ఆదాయం సమకూరింది. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి, ఆలూరు తిరుపాల్‌రెడ్డి, మాజీ సర్పంచు నారాయణస్వామి, ఆలయ సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీ, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు ఉంటే పరిష్కరిస్తాం




రెవెన్యూ సదస్సులో పాల్గొన్న అధికారులు

**యల్లనూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

రైతులకు సంబంధించి భూ సమస్యలు వుంటే పరిష్కరిస్తామని మండల స్పెషల్ ఆఫీసర్ రఘునాథరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మేడికుర్తి గ్రామంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సంబంధించి ఆన్‌లైన్ సమస్యలు, భూమి హద్దులు, ఒకరి భూమి ఒకరు సాగు చేసుకోవడం వంటి సమస్యలు వుంటే పరిష్కరిస్తామని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహశీల్దార్ రాజా, ఇన్‌చార్జ్ ఎంపిడిఒ వాసుదేవరెడ్డి, ఆర్ఐ చిన్ననారాయణమ్మ, టిడిపి నాయకులు రామకృష్ణారెడ్డి, విఆర్ఒ వినోద్, సర్పంచు ప్రభాకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**యల్లనూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి ఐక్యవేదిక యల్లనూరు మండల అధ్యక్షులు గొద్దుమర్రి ఓబులేసు, యల్లనూరు మండల విగ్రహ కమిటీ ప్రహ్లాద, శంకర్‌నాయక్, పూజారి నరసింహులు, బండారు ఓబయ్య, శివయ్య, యల్లనూరు మండల దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

**యాడికి, డిసెంబర్ 6 ప్రభాతవార్త**



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మాలమహానాడు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అ. నివాళులు అర్పించిన వారిలో ఎంఆర్‌పిఎస్ నాయకులు పుల్లయ్య, నరసింహులు, సూర్యుడు, మహేష్, పండు శ్రీరాములు, సురేష్, రత్నం, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వండి

**యాడికి, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

మండలంలోని ఆయా గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఎస్‌సి, ఎస్‌టి జెఎసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంపిడిఒ వీర్రాజుకు వినతిపత్రం అందచేశారు. ఎస్‌సి, ఎస్‌టి జెఎసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా జెఎసి కమిటీ పండు శ్రీరాములు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మహేష్, యువసేన అధ్యక్షులు చుట్ట బాబు, మండల అధ్యక్షులు రాము ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని వినతిపత్రం అందచేశారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు బండి మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్రి టైలర్ చుట్ట నరసింహ, సూర్యనారాయణ, గుడిపాడు మనోహర్, మేకల మహేంద్ర, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



ఎంపిడిఒకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

## హిందూ పరిషత్ సమ్మేళనంను జయప్రదం చేయండి



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

**నంబులపూలకుంట, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నంబులపూలకుంట మండల పరిధిలోని మేకల చెరువు, తిమ్మమ్మ మర్రిమాను, ఎదురుదొన, పెడబల్లి, బలిజపల్లి, కొత్తపల్లి, పంచాయితీ పరిధిలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో ఉన్నటువంటి హిందూ బంధువులను స్థానిక ప్రజా ప్రతినిధులను వారిని వారివారి ఇంటికి వెళ్లి 2025 జనవరి 5వ తేది విజయవాడలో హిందూ శంఖారావం మహాసభకు ప్రతి ఒక్కరూ కదలి వెళ్లి విషయాల పట్ల అదే విధంగా మన దేవాలయాలను మనం రక్షించుకోవడానికి సంబంధించిన విషయాల పట్ల అవగాహన కొరకు ఈ నెల 8న అనగా వచ్చే ఆదివారం ప్రపంచ ప్రసిద్ది చెందిన తిమ్మమ్మ మర్రిమానులో దాదాపు వందల మందితో హిందూ సమ్మేళనం ఉదయం 10 గంటలకు ప్రభుత్వ అతిథి గృహంలో నిర్వహించడం జరుగుతోంది. వీటికి సంబంధించిన కరపత్రాలను రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా ప్రౌడ ప్రముఖులు, విశ్వహిందూ పరిషత్ నంబులపూలకుంట మండల ప్రభారి గోపాలకృష్ణ, భాజాపా జిల్లా కార్యదర్శి ఇడగొట్టు అశోక్‌కుమార్, మనోహర్‌స్వామి, రవీంద్ర స్వామి, విశ్వ హిందూ పరిషత్ నంబుల పూలకుంట రెవెన్యూ మండల కన్వీనర్ జయరాములు హిందూ బంధువులకు పంచి తప్పనిసరిగా హిందూ బంధువులందరూ పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా బాబాసాహెబ్ అంబెద్కర్ వర్ధంతి

**తనకల్లు, డిసెంబర్ 06 ప్రభాతవార్త**



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న చెరుకూరి గంగులయ్య

మండల పరిధిలోని మార్పూరు వాండ్లపల్లిలో డా.బి.ఆర్ అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమీటీ సభ్యులు చెరుకూరి గంగలయ్య తపకల్లు మండలం మార్పూరుం వాండ్ల పల్లిలో యందు టీచర్ గంగుల య్య పుట్టిన స్వగ్రామంలో తను సొంతంగా స్థాపించిన బిఆర్ అంబెద్కర్ విగ్రహానికి తన సొంత ఊరులో ప్రజలు, ఉపాద్యాయులు, హెచ్ఎం శ్రీ సిద్దారెడ్డి, భావి భారత పౌరులు పిల్లలు, మొదలగువారు అందరూ కలిసి డాక్టర్ బాబాసాహెచ్ అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు హెచ్‌ఎం. శ్రీసిద్దారెడ్డి, శ్రీనివాసులు, బావిభారత పౌరులైన పిల్లలు, అంబేద్కర్ కమిటి సభ్యులు సిగి బాస్కర్, డి.కొండయ్య, సి. ఆనంద్, సి.చలపతి, సి. రమేష్, సి.మంజుల, జి.పద్మావతి, జి. అరుణమ్మ, సి.జ్ఞానమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మినరసింహస్వామి విగ్రహాల ప్రతిష్ట



ప్రతిష్టించిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి విగ్రహం

**నార్పల, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

నార్పల మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా లక్ష్మి నరసింహస్వామి మూల విరాట్ కి ప్రాణప్రతిష్ట కార్యక్రమం, కళ్యాణ మహోత్సవం, పుష్పభిషేకం, అర్చనలు మరియు ప్రత్యేక పూజలు, నిర్వహించారు. ఈకార్యక్రమంలో సింగనమల నియోజక వర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆలయాన్ని సందర్శించి స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొనీ స్వామివారి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదానం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బ్రహ్మేంద్ర స్వామి మాట్లాడుతూ మండల ప్రజల సహకారంతో దేవాలయం నిర్మాణం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ అర్చకులు ఆలయ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు....

## బదిలీపై వెళుతున్న పోలీసులకు సన్మానం



పోలీసులను సన్మానిస్తున్న సిఐ శివరాముడు

**ముదిగుబ్బ, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

గత ఐదు సంవత్సరాలుగా ముదిగుబ్బ అర్బన్ పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న నరేష్, అశోక్, జనార్ధన్, మహేశ్వరర్‌రెడ్డిలకు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో భాగంగా సిఐ శివరాముడు బదిలీపై వెళుతున్న పోలీసులకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ శివరాముడు మాట్లాడుతూ ఇక్కడికి పది రోజుల క్రితం సిఐగా బదిలీపై వచ్చాయని ఇక్కడ బాధ్యతలు చేపట్టిన తరువాత ఒకేసారి నలుగురు పోలీసులు బదిలీపై వెళ్లడం అందులో 5 సంవత్సరాల నుండి వీరి సేవలు అమోఘమైనవని ఎక్కడ ఎప్పుడు ఏ విషయంలోనూ తొందరపాటు చేయకుండా తమ విధులను సక్రమంగా నిర్వహించేవారని అటువంటి వారు బదిలీపై వెళ్లడం కాస్త బాధగా వున్నప్పటికి ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు తప్పవని బదిలీపై వెళుతున్న వారు ఇక్కడ ఏ విధంగా సేవలు అందించారో అక్కడ కూడా సేవలందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నరేష్, షౌకత్, నరసింహమూర్తి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరంలో అన్నదానం

**ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

మండల పరిధిలోని కొండకమర్లలో శ్రీ సత్యసాయి బాబా సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం వద్ద సత్యసాయి భక్తుడు వీరప్పగారిపల్లికి చెందిన ఆంజనేయులు అన్నదానం నిర్వహించారు. వైద్య శిబిరం నిర్వాహకులు నరసింహరాజు భగవాన్ సత్యసాయి బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించి అన్నదానం ప్రారంభించారు. అక్కడికి వచ్చిన రోగులకు, ప్రజలకు అన్నం వడ్డించారు. భగవాన్ సత్యసాయి ప్రభోదించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, మానవ సేవే మాధవ సేవగా భావించి ప్రతి ఒక్కరూ సేవాతత్పరతను కలిగి ఉండాలన్నారు. ఆంజనేయులు సోదరులు వైద్య శిబిరంలో రోగులకు అన్నప్రసాద వినియోగం చేపట్టడం అభినందనీయం అన్నారు. అతని కుటుంబ సభ్యులకు ఆ బాబా దీవెనలు ఎళ్లవేలలా ఉంటాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు కుటంబ సభ్యులు గంగులప్ప, వెంకటేష్, ఈశ్వరమ్మ, భాగ్యమ్మ, డాక్టర్ జాకీర్ అహ్మద్, గ్యాస్ అబ్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు మనోహర్, శంకర్‌నాయక్, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు







అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జనసేన, టిడిపీ పార్టీ నాయకులు

**కదిరి, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 69 వర్ధంతి వేడుకలను కదిరి పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నాయకులు భైరవ ప్రసాద్, బ్లూమూన్ శివశంకర్‌ల ఆధ్వర్యంలో నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంటరానితనం, కుల వివక్షత నిర్మూలన కోసం, విద్య వ్యవస్థ అభ్యున్నతి కోసం కృషి చేసిన మ హనీయులు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చలపతి, ఉపాధ్యక్షులు లక్ష్మణ్ పుటాల, చిన్నపరెడ్డి, అరవింద్, కార్తిక్, కృష్ణకాంత్, లక్ష్మన్నలు పాల్గొన్నారు.

**టిడిపి ఆధ్వర్యంలో..** అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో..** ఎమ్మార్పిఎస్, అనుబంధ సంఘాలు, మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగేంద్రనాథ్ ఆధ్వర్యంలో ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు పలక ఆంజినేయులు, ప్రజా సంఘాలు కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సూరి, రాజా, ఏఐటియుసి నాయకులు నాగరాజు, విశ్వనాథ్, రేకూరి అంజి పాల్గొన్నారు.

**ఖాద్రి వడ్డెర్ల సంఘం ఆధ్వర్యంలో..** ఆ సంఘం ప్రధాన కార్యదర ఇశ సంపంగి గోరవ్దన్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వడ్డెర్ల సంఘం నాయకులు చంద్రశేఖర్, రమణ, ఆదినారాయణ, ఎస్సీ, ఎస్టీ, బిసి నాల్గవ తరగతి ఉద్యోగ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు కోటకొండ కిష్టప్ప, గంగాధర్, ఈశ్వర్, రామచంద్ర, శ్రీనివాసులు పాల్గొన్నారు.

**శాంతినికేతన్ పాఠశాలలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు :**

పట్టణంలోని శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మోమిన్ సలీమ్‌బాషా ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బ ంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యానవన పంటలను పరిశీలించిన ఎంపీడీవో

**తలుపుల, డిసెంబర్ 06, ప్రభాతవార్త**

మండల పరిధిలోని నూతన కాలువ పంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులు మామిడి మొక్కల పెంపకం వంటి పనులను పరిశీలించారు. అనంతరం ఓబులరెడ్డిపల్లి ఓబులరెడ్డిపల్లి సచివాలయంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శివారెడ్డి, టి ఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**తలుపుల, డిసెంబర్ 06, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని బస్టాండ్ మూడు రోడ్ల కూడలి వద్ద అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని లిఖించి భారతదేశానికే వన్నెతెచ్చిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగాన్ని పొందుపరిచే అభివృద్ధి కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. అంటరానితనం కుల వివక్షత నిర్మూలన కోసం పాటుపడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎద్దుల రాముడు, ఈశ్వరయ్య, రమణ, సుబ్బన్న, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అతివేగ ఫలితం నిండు ప్రాణం గాల్లోకి

- రోడ్డు ప్రమాదంలో బిటెక్ విద్యార్థి మృతి

**ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 6, ప్రభాతవార్త**



మృతి చెందిన తరుణ్‌సాయి

అతివేగం ఫలితం ఒ నిండు ప్రాణం గాల్లో కలసిపోయింది. శ్రీ సత్యసాయి జిల్లా ఓబుళదేవరచెరువు మండలం బోయపల్లి గ్రామం వద్ద శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో బిటెక్ విద్యార్థి తరుణ్ సాయి(22) మృతి చెందాడు. ఇందుకు సంబంధించి ఎస్సై మల్లికార్జునరెడ్డి తెలిపిన వివరాల మేరకు... తరుణ్‌సాయి తల్లిదండ్రులు కదిరి టౌన్ నిజాం వలి కాలనీలో నివాసం ఉంటున్నారు. తరుణ్ బెంగళూరులో బికెట్ చదువుతూ రెండు రోజుల క్రితం కదిరికి వచ్చాడన్నారు. స్నేహితున్ని కలుద్దామని గోరంట్లకు చెందిన ఉమేష్ కదిరికి వచ్చాడన్నారు. ఉమేష్‌ను గోరంట్లలో వదిలి తిరుగు ప్రయాణంలో తరుణ్ సాయి అత్యంత వేగంతో ద్విచక్రవాహనాన్ని నడుపూ ఓడిసి మండలం బోయపల్లి మలుపు వద్ద ద్విచక్ర వాహనాన్ని నియంత్రించలేక అదుపు తప్పి కిందపడడంతో తలకు బలమైన గాయం అయిందన్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగ్రాతున్ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిచగా పరిస్థితి చాలా విషమంగా ఉందని సూచించడంతో అనంతపురం కిమ్స్ సవేరా అసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు చేయిస్తుండగా తరుణ్ మృతి చెందాడన్నారు. తల్లి అనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఈ సందర్భంగా ఎస్సై మల్లికార్జునరెడ్డి వెల్లడించారు. అందివచ్చిన కొడుకు తమను విడిచి వెళుతున్నాడన విషయాన్ని జీర్ణించుకోలేని తల్లి గుండె విలవిలలాడింది.

## ఘనంగా డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 6, ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న బిజేపి నాయకులు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను శుక్రవారం టిడిపి, బిజేపి, ఎమ్మార్పిఎస్, సిపిఐ, సిపిఎం పార్టీలు, పలు కుల, ఉద్యోగ, జర్నలిస్టు సంఘాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ కూడలిలలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంవల్లే ప్రజలందరూ సంపూర్ణంగా ఫలాలు అనుభవిస్తున్నారన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శం అన్నారు. ఆయన చూపిన బాటలో అందరూ పయనించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## అంబేద్కర్ పుట్టకుంటే చీకట్లోనే మా బతుకులు

**అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

నీకోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావు, అదే జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావని నిస్వార్థంతో నొక్కి చెప్పిన బిఆర్.అంబేద్కర్ అడుగుజాడల్లోనే మా ప్రయాణం సాగిస్తామని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే.హరి పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం నగరంలోని భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి, మాల మహానాడు, ఎరుకుల ప్రజా హక్కుల పోరాట సమితి, సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి వేదిక ఈ సదస్సులు - జడ్పిటిసి ఉమేష్

అగళి, డిసెంబర్ 6 ప్రభాతవార్త



సమావేశంలో పాల్గొన్న జడ్పిటిసి, ప్రత్యేక అధికారి

సమస్యల పరిష్కారానికి మంచి వేదిక రెవెన్యూ సదస్సులని ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి ఉమేష్, ప్రత్యేక అధికారిచంద్రశేఖర్ అన్నారు. ఆలూడి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రైతులు అడంగల్‌లో తప్పులు సరిచేసుకోవడానికి అర్జీలు ఇవ్వడంతోపాటు మ్యూటేషన్‌కు దరఖాస్తులు చేసుకున్నారని భూ సమస్యలు ఏమున్నా రెవెన్యూ సదస్సుల్లో తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సుబ్బారావు, మాజీ ఎంపిపి బసవరాజు, మాజీ సర్పంచు పుట్టప్ప, ఆర్ఐ చంద్రశేఖర్‌రావు, కార్యదర్శి నరసింహమూర్తి, తెలుగుదేశం నాయకులు నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం కోసం పరితపించిన శంకర్ నారాయణ మృతి దురదృష్టకరం

పుట్టపర్తి టౌన్ డిసెంబర్ 6 ప్రభాతవార్త

పచ్చదనం పెంపొందించడానికి, పర్యావరణ పరిరక్షణకు ఎంతో పాటుపడుతున్న శంకర్ నారాయణ మృతి బాధాకరమని పలువురు సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన గుండెపోటుతో మృతి చెందడం దురదృష్టకరమని పలువురు పేర్కొన్నారు. ఉపాధ్యాయునిగా తన వృత్తి కొనసాగిస్తూనే పర్యావరణం, పచ్చదనం కోసం మొక్కలు నాటించడం, వృక్షాలను నాశనం చేస్తున్న వారిని అడ్డుకోవడం లాంటి ఉద్యమాలు చేపట్టారు. ఉపాధ్యాయ పదవి విరమణ అనంతరం పుట్టపర్తిలో గ్రీన్ భారత్ అనే సంస్థను స్థాపించి పర్యావరణాన్ని కాపాడడానికి మొక్కలు పెంచడంపై అవగాహన సదస్సులు నిర్వహించి పర్యావరణ పరిరక్షణ కై నడుం బిగించి పనిచేసిన ఆయన పలువురితో అవార్డులు అందుకొన్నారు. ఆయన మృతి పట్ల పట్టణంలో పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## దళితుల ఆశాజ్యోతి అంబేద్కర్ - జడ్పిటిసి ఉమేష్

అగళి, డిసెంబర్ 6 ప్రభాతవార్త



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

దళితులు, బహుజనుల ఆశా జ్యోతి, సమసమాజ స్థాపకుడు భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్ వర్ధంతిని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి జడ్పిటిసి ఉమేష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే నేడు భారతదేశ పాలన సాగుతోందని సమసమాజ నిర్మాణంకోసం తన జీవితకాలన్నీ వెచ్చించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్ చిగనాగప్ప, మల్లికార్జున, భూతరాజు, జయన్న, శశి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఇన్సురెన్స్ చేసుకోండి

అగళి, డిసెంబర్ 6 ప్రభాతవార్త

అగ్రికల్చర్ ఇన్సురెన్స్ కంపెనీ ఎఐసి వారు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అనుబంధ సంస్థ రబి సీజన్‌లో ఆర్‌డబ్ల్యూబి సిఐఎస్ ద్వారా టమోటా, మామిడి పంటలకు వాతావరణ ఆధారిత భీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఏఓ శేఖర్ నాయక్, ఏఈఓ చంద్రతెలిపారు. టమోటా ఈ సంవత్సరం అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 15 వరకు రబి సీజన్‌లో ఏ రైతు అయితే టమోటా పంట వేస్తాడో ఆ రైతు ఈ ఇన్సురెన్స్‌కు నమోదు చేసుకోవచ్చు, రైతు ఎకరాకు 1600 ప్రీమియం చెల్లిస్తే 32 వేల వరకు పరిహారం అందుతుందన్నారు. ఐదు సంవత్సరాలు దాటిన మామిడి చెట్లు వున్న రైతులు ఈ ఇన్సురెన్స్ అమలు చేసుకోవచ్చు, ఎకరాకు 1650 ప్రీమియం చెల్లిస్తే, 33 వేల వరకు పంట నష్టం పొందవచ్చు. ఈ ఇన్సురెన్స్ అమలు చేసుకోవడానికి రైతు ఆధార్ జెరాక్స్‌తోపాటు రైతు బ్యాంకు అకౌంట్ జెరాక్స్, రైతు పట్టాదారు పాసుబుక్ జెరాక్స్ పంట వేసినట్లు, పంట నిర్ధారణ పత్రం ఆర్‌బికె సెంటర్‌లో ఇస్తారని తెలిపారు. మీ పరిధిలోని రైతు సేవా కేంద్రంలో పంట నమోదు చేసుకుని ధృవీకరణ పత్రాన్ని తీసుకుని మండల కేంద్రంలోని మీ సేవా సెంటర్‌లో సిఎస్‌సి సెంటర్‌లో ప్రీమియం చెల్లించుకోవచ్చని తెలిపారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులు దోహదపడతాయి

బత్తలపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త

గ్రామ స్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు దోహదపడతాయని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మాల్యవంతం గ్రామంలో రెవెన్యూ సదస్సును తహసీల్దార్ స్వర్ణలత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సతస్సులో ముఖ్యఅతిథిలుగా జాయింట్ కలెక్టర్తో పాటు డీఎస్ఓ వంశీకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మీ భూమి మీ హక్కు యొక్క సందేశం చదివి వినిపించారు. ప్రజలకు భూమితో ఉన్న అనుబంధం. భూములకు సంబంధించిన సమస్యలు తదితర అంశాలపై వివరించారు. భూముల సమస్యలు పరిష్కరించుటకు అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు భూ సమస్యలపై అర్జీలు ఇవ్వాలన్నారు. వాటిని నిర్దేశించిన సమయంలోగా పరిష్కరిస్తామన్నారు. అనంతరం ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సదస్సులో డిప్యూటి తహసీల్దార్ షణ్ముఖకుమార్ యాదవ్. ఈఓఆర్ట్ క్రిష్టప్ప మండల సర్వేయర్ జోసఫ్. మాల్యవంతం సర్పంచు కుంటాల దేవి, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సీనియర్ నాయకుడు అంజినరెడ్డి మృతి బాధాకరం

మడకశిర డిసెంబర్ 06 ప్రభాతవార్త:



మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న చంద్రశేఖర్

హిందూపురం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ అంజన్ రెడ్డి నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ బెంగుళూరు ఆసుపత్రిలో తుది శ్వాస వదిలారు. ఆయన మృతి చాలా బాధాకరమని బీజేపీ కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జి ఎస్.చంద్రశేఖర్ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి భగవంతుడు మనోధర్యం ప్రసాదించాలని కోరుకొంటున్నానని అన్నారు. శుక్రవారం ఆయన పార్థివ దేహానికి ఇతర బీజేపీ నాయకులతో కలిసి భారతీయ జనతా పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు.

## రెవెన్యూ సదస్సులో పాల్గొనన్ను ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 06 ప్రభాతవార్త:

మండల పరిధిలోని కొంతానపల్లి గ్రామంలో నేడు(శనివారం) జరిగే రెవెన్యూ సదస్సులో ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పాల్గొంటారని తెదేపా మండల కన్వీనర్ కురుబ హనుమంతు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అసాంఘిక కార్యకలాపాలు అరికట్టేందుకు త్రినేత్రాలు ఒకటే పరిష్కారం ..!

మడకశిర టౌన్ డిసెంబర్ 6 ప్రభాతవార్త ,



వర్తక వ్యాపారులతో సమావేశంలో ఎమ్మెల్యే రాజు . మాజీ ఎమ్మెల్సీ గుండుముల తిప్పే స్వామి . డిఎస్పి వెంకటేశ్వర్లు,

మడకశిర పట్టణంలో ఇటీవల దొంగతనాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టాలంటే త్రినేత్రం తోనే సాధ్యమని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల పట్టణంలో దొంగతనాలు అసాంఘిక కార్యక్రమాలు అరికట్టేందుకు దోహద పడతాయని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు . మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి . డిఎస్పి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు . శుక్రవారం సాయంత్రం ఆర్‌ఎంపీ విశ్రాంతి భవనంలో ఎమ్మెల్యే రాజు . మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి . డిఎస్పి వెంకటేశ్వర్లు . పట్టణంలోని వర్తక వ్యాపారులు . ఇతర వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు ,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ,డిఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ : ప్రధాన దుకాణాలతోపాటు సర్కిల్‌లో అధునాతనమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి దొంగతనాలను అరికట్టేందుకు అందరూ సహకరించాలని వారు కోరారు . ఇటీవల మడకశిర పట్టణంలో ప్రధాన రహదారి పక్కనే ఉన్న మెడికల్ స్టోర్లు . కిరాణా దుకాణాలు .ఇతరత్రా వ్యాపార సముదాయాలపై దొంగలు రాత్రివేళలో దోపిడీలకు పాల్పడుతున్నారు . వాటిని అరికట్టాలన్న ఒక సీసీ కెమెరాలతోనే సాధ్యపడుతుందని దీంతోపాటు పోలీసులు రాత్రి వేళల్లో గస్తీ నిర్వహించాలని పలు సూచనలు చేశారు . పోలీస్ స్టేషన్లో సిబ్బంది కొరత ఇతరత్రా విధులకు సిబ్బంది వెళ్లడంతో సమస్య ఉత్పన్నమవుతుందని వాటి పరిష్కారానికి సిబ్బంది నియామకానికి తాము అన్ని చర్యలు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఓబులేసు, మాజీ సర్పంచ్ మాధవరాజు,పట్టణంలోని వర్తక వ్యాపారులు . ఇతర వ్యాపారస్తులు . తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి

పుట్టపర్తి (కల్చరల్), డిసెంబర్ 06, ప్రభాతవార్త



డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని అంబేద్కర్ భవన్ నందు దివంగత డా.బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతిని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అవార్డు గ్రహీత, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, మహిళలకు ఓటు హక్కు కల్పించిన మహాత్ముడు, అణగారిన వర్గాల నుంచి మరియు మహిళలు వరకు భారతదేశం ప్రధానమంత్రిలుగా, రాష్ట్రపతిలుగా భారతదేశాన్ని పరిపాలించే విధంగా రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావిగా కొనియాడారు. భారతదేశంలో నివసించే ప్రతి పౌరుడు సమానత్వంగా స్నేహపూర్వకంగా జీవించాలని 2 సంవత్సరాల పాటు ఆహర్నిశలు తన మేదస్సుతో ప్రపంచ దేశాలలో కన్నా అత్యంత ప్రజాస్వామ్య దేశంగా గుర్తింపు పొందే విధంగా రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భౌతికంగా భారతదేశ ప్రజలందరికీ దూరమై 68 సంవత్సరాలు గడిచిపోయిన ఆయన రచించిన రాజ్యాంగం ద్వారా నేటికీ ఆయన మన మధ్య జీవించి ఉన్నారన్నారు.తదంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ఎస్‌టిడి నరసింహులు, ఫోటో సాయి, రామయ్య, నరసింహమూర్తి, కుమార్, నారాయణ, అంజనప్ప, సాయి, ఓబులేష్, అంజినప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సు తహసిల్దార్ మారుతి ప్రసాద్

అమరాపురం డిసెంబర్ 6 ప్రభాతవాస్తుండల



మాట్లాడుతున్న తహసిల్దార్ దృశ్యం

పరిధి లోని బసవనపల్లి గ్రామ సచివాలయం ఆవరణము నందు శుక్రవారం తహసిల్దార్ మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామారావు, ప్రత్యేక అధికారి నరసింహమూర్తి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ ఫాల్ ,మండల సర్వేయర్ పుట్టరాజు, గ్రామ రెవెన్యూ అధికారి శివన్న, గ్రామ కార్యదర్శి మనోహర్ శర్మ తదితరులు పాల్గొన్నారు. బసవనపల్లి సర్పంచ్ భాగ్యమ్మ నరసింహమూర్తి అధ్యక్షతన ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి చక్కటి వేదికగా రెవిన్యూ సదస్సును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల నుండి అర్జీలనుస్వీకరించి రెవిన్యూపరమైన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. సిబ్బందికొరత కారణంగా ఇబ్బందులు తలెత్తుతున్నట్లు దీన్ని ఉన్నతాధికారులకు తెలియజేసినట్లు తెలిపారు. రికార్డులు సక్రమంగా ఉంటే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా నాయకులు పరమేశ్వర జడ్పిటిసి నరసింహమూర్తి, మాజీ సర్పంచ్ పాండురంగప్ప ఎంపిటిసి కెంచప్ప, బిసి సెల్ టిడిపి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మంజు తారక్, దాసరి సాధికారిక సభ్యుడు రవి ఉప్పార్లపల్లి శివకుమార్ తదితరులు పాల్గొని ప్రజల యొక్క రెవిన్యూ పరమైన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.57దాకా వినతులను ప్రజల నుండి స్వీకరించినట్లు వీటిని పరిష్కారానికి చొరగా తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## సీనియర్ టిడిపినాయకుడికి సన్మానం

అమరాపురం డిసెంబర్ 6 ప్రభాతవార్త



టిడిపి నాయకుడికి సన్మానం దృశ్యం

మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు మారుతీ ప్రసాద్ ను టిడిపి మండల కన్వీనర్ గణేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానం చేశారు. టిడిపి నాయకుడు మారుతి ప్రసాద్ జీవితకాలపు సభ్యత్వ నమోదుగా లక్ష రూపాయలు చెల్లించడంతో ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షుడు రఘు ,మైనార్టీ నాయకుడు దాదాపీర్, విరపసముద్రం మంజునాథ్, మాజీ ఎంపిటిసి చంద్రప్ప, డీలర్ల సంఘం అధ్యక్షుడు బంగారుపాలెం తిప్పేస్వామి, స్టూడియో హనుమంతు ,పేలుబండ రామన్న, హలుకూరు పంచాయతీ టిడిపి కన్వీనర్ చన్నబసప్ప, శివరం టిడిపి పంచాయతీ కన్వీనర్ ప్రభాకర్, రామ్మూర్తి, శకునప్ప తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో కీలకంగా మారిన హోంగార్డు వ్యవస్థ

- జిల్లా ఎస్పి వి.రత్న - ఘనంగా హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం





పరేడ్ మైదానంలో ప్రసంగిస్తున్న జిల్లా ఎస్పి వి.రత్న , ప్రశంసా పత్రాలు అందిస్తున్న జిల్లా ఎస్పి

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 06, ప్రభాతవార్త ప్రతినిధి:

పోలీస్ శాఖలో హోంగార్డు వ్యవస్థ ఎంతో కీలకంగా మారిందని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి వి.రత్న పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో 62వ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పి వి.రత్నముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత జిల్లా ఎస్పికి అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు పూల బోకేను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ హోంగార్డుల ప్లటూన్ల నుండీ ఎస్పి గౌరవ వందనం స్వీకరించి, పరేడ్ పరిశీలన వాహనంపై వెళ్లి ప్లటూన్లను పరిశీలించారు. శాంతికి చిహ్నంగా ఎస్పి పావురాలను ఎగురవేసి ప్రసంగం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, శ్రీ సత్య సాయి జిల్లాలో పోలీసులతో కలిసి హోంగార్డు లు బాగా విధులు నిర్వహిస్తున్నారని, మీ సేవలు అమోఘమని ప్రశంసించారు. 1946 దశకంలో వాలంటీర్ వ్యవస్థగా ఏర్పాటైన హోంగార్డు వ్యవస్థ ప్రస్తుతం పోలీసుశాఖలో కీలకంగా మారిందని హోంగార్డులు పోలీసుశాఖలో అంతర్భాగం. పోలీసులతో సమానంగా సేవలు అందిస్తుండటం అభినందనీయమన్నారు. సాధారణ డ్యూటీలు మొదలు క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పని చేస్తున్నారని, పోలీసులకు ఏమాత్రం తీసిపోని విధంగా డ్రైవర్లు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నేరాల నియంత్రణ, కంప్యూటర్ ఆపరేటింగ్, ఇలా చాలా రకాల విధుల్లో హోంగార్డుల పాత్ర కీలకమైందన్నారు. వారి పనికి తగ్గట్టు రివార్డులు, ప్రశంసలు ఉంటున్నాయని, జిల్లాలో పోలీసులతో పాటు హోంగార్డుల సంక్షేమం కోసం పలు చర్యలు చేపట్టామన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలో 301 మంది హోంగార్డులు పనిచేస్తున్నారని అందులో 278, మంది పురుషులు , 23 మంది మహిళలు పనిచేస్తున్నారన్నారు. మీకు ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఎస్పి సూచించారు.అనంతరం హోంగార్డులకు నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ విజేతలకు మెమొంటోలు, ప్రశంస పత్రాలు, అందజేశారు. ఈ కార్యక్రమం వ్యాఖ్యాతగా ఆర్ఎస్ఐ వీరన్న, ప్లటూన్ కమాండర్‌గా గోపాల్ నాయక్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి ఆర్ల శ్రీనివాసులు, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, ఎస్బిసిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఏఆర్ ఆర్ఐ లు మహేష్, వలి, రవికుమార్, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, ఆర్ఎస్ ఐలు వెంకటేశ్వర్లు, వీరన్న, ప్రదీప్ సింగ్, జిల్లాలోని హోంగార్డులు, ఏ.ఆర్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

### హోంగార్డ్లలకు భోజనాలు వడ్డించిన జిల్లా ఎస్పి

62వ హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక పరేడ్ మైదానంలో వేడుకల అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లాలోని హోంగార్డ్స్ సిబ్బందికి జిల్లా ఎస్పి వి.రత్న స్వయంగా భోజనం వడ్డించారు. హోంగార్డులకు ఎస్పి భోజన ఏర్పాట్లు చేయడంతో పాటు వారందరికీ స్వయంగా ఎస్పినే వడ్డించడంతో సిబ్బంది అందరూ సంతోషం వ్యక్తం చేశారు.

## పశు గణన వేగవంతంచేసి పశువుల లెక్క కచ్చితంగా తీయాలి

-పశుసంవర్ధకశాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పి.వెంకటస్వామి

-పశుసంవర్ధకశాఖ డివిజన్ సిబ్బందితో సమీక్షా సమావేశం

ఉరవకొండ, డిసెంబర్ 6 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పి.వెంకటస్వామి

21వ పశు గణనను వేగవంతంచేసి పశువుల లెక్క కచ్చితంగా తీయాలని పశు సంవర్ధకశాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పి.వెంకటస్వామి ఆదేశించారు. పశు గణన నిర్ణీత సమయంలో పూర్తి చేయాల్సిన కార్యక్రమమని అలసత్వం ప్రదర్శించవద్దన్నారు. పట్టణంలోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో శుక్రవారం పశుసంవర్ధకశాఖ ఉరవకొండ డివిజినల్ స్థాయి సమీక్ష సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పి.వెంకటేష్ అధ్యక్షతన జరుగగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ నెలవారి ప్రగతి నివేదికను పరిశీలించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గడ్డి క్షేత్రాల పెంపకం, పీకేసీసీ అప్లికేషన్లు, బ్రోసెల్లో సిస్ వ్యాక్సినేషన్, పీపీఆర్ వ్యాక్సినేషన్, మినీ గోకులం పశువుల షెడ్లు, కృత్రిమ గర్భాధారణ, సీరో మానిటరింగ్‌పై సమీక్షించారు. ఈ సందర్భంగా జేడీ డాక్టర్ పి.వెంకటస్వామి మాట్లాడుతూ ఉపాధి హామీ కింద ప్రస్తుతం పాడి రైతులకు గడ్డి పెంచుకుంటే 100శాతం రాయితీతో లబ్ది కల్పించడం జరుగుతుంది కనుక ప్రతి పాడి రైతు పథకంను సద్వినియోగం చేసుకునేలా క్షేత్రస్థాయిలో పాడి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. బ్రూసల్లోసిస్, పీపీఆర్ టీకాల కార్యక్రమం ప్రస్తుతం బాగా జరుగుతోందని అభినందించారు. ఈ కార్యక్రమంలో పశు గణన జిల్లా నోడల్ అధికారి డాక్టర్ శ్రీలక్ష్మి, ఉరవకొండ డివిజినల్ నోడల్ అధికారి ఉమా మహేష్, డాక్టర్ శర్మ, ఎఫ్ఎఫ్‌డీఓ డాక్టర్ రాధిక, సహాయ సంచాలకులు, 16 మండలాల పశు వైద్యులు పాల్గొన్నారు.

## సుబ్రమణ్యేశ్వరునికి పాలతో శత రుద్రాభిషేకం

-భక్తిశ్రద్ధలతో నవగ్రహ పరస్పర రుద్ర స్వాహాకారాలు

-నేడు స్వామివారి కళ్యాణోత్సవ, గ్రామోత్సవం

ఉరవకొండ, డిసెంబర్ 6 ప్రభాతవార్త



ప్రత్యేకాలంకరణలో శ్రీ సుబ్రణ్ణేశ్వరస్వామి మూలవిరాట్

పట్టణంలోని సుబ్రమణ్ణేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 4వ తేదీ నుండి జరుగుతున్న స్వామివారి షష్ఠి ఉత్సవాల్లో భాగంగా స్వస్తిశ్రీ క్రోదినామ సంవత్సరం మార్గశిర శుద్ధ పంచమి శుక్రవారం స్వామివారి మూలవిరాట్‌కు 108 లీటర్ల పాలతో శత రుద్రాభిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగింది. అనంతరం నవగ్రహ పరస్పర రుద్ర స్వాహాకారము, మహా మంగళహారతి కార్యక్రమాలు ఆలయ కార్యనిర్వహణ అధికారి అంగడాల క్రిష్ణయ్య పర్యవేక్షణలో అర్చకులు వి.పి.దివాకర శర్మ, వి.పి.నాగరాజుశర్మ, పి.శివకుమారశర్మ బృందం ఆధ్వర్యంలో కొనసాగాయి. సాయంత్రం స్వామివారి కళ్యాణోత్సవానికి లగ్నపత్రిక, దీక్షాహవనము, నాగమండలారాధన, కుంకుమార్చనలు జరుగ్గా పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం అభిజిత్ లగ్నంలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్ణేశ్వరస్వామి కళ్యాణోత్సవం, సాయంత్రం గ్రామోత్సవం జరుగనుండగా రాత్రి ఉయ్యాలసేవ, శయనోత్సవ కార్యక్రమాలు కొనసాగుతాయని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యకర్తలు కె.రామారావు, డా॥కె.కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బుక్కపట్నం మండల టీడీపీకన్వీనర్ మల్లిరెడ్డి తండ్రి కేశవ రెడ్డి మృతి

పరామర్శించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

బుక్కపట్నం డిసెంబర్06 ప్రభాతవార్త

బుక్కపట్నం మండలం టిడిపి కన్వీనర్ మల్లీ రెడ్డి తండ్రి కేశవరెడ్డి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు ఈ సమాచారాన్ని తెలుసుకున్న పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కన్వీనర్ స్వగ్రామమైన సిద్దారాం పురం గ్రామానికి వెళ్లి మృతుడు కేశవ రెడ్డి భౌతికాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. శోకసంద్రంలో ఉన్న కన్వీనర్ మల్లిరెడ్డి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి ఓదార్చారు. టిడిపి సీనియర్ నాయకుడు కేశవరెడ్డి గారు లేని లోటు ఆ కుటుంబానికి తీరనిలోటు అని ఎమ్మెల్యే కొనియాడారు. ఎమ్మెల్యే తో పాటు బుక్కపట్నం మండల టిడిపి కూటమి పార్టీ నాయకులు వెంకటనారాయణ రెడ్డి గంగాధర్ ,సుబ్బారెడ్డి, వంశీ,మారుతి, రవి ,యశోద రాయుడు ,ప్రవీణ్ ,ఎమ్మెల్యే వ్యక్తిగత ముద్దుపాటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వజ్రకరూరులో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి

వజ్రకరూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

వజ్రకరూరు మండల కేంద్రంలో శుక్రవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం వద్దగల బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, దళిత, గిరిజననాయకులు పూలమాలవేసిఘనంగా నివాళులర్పించారు. భారతరత్న డాక్టర్‌బి.ఆర్.అంబేద్కర్ అణగారినవర్గాల అభ్యున్నతికి ఎంతోకృషిచేశారని ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని మనకు అందించారని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యతన్నారు.బహుజనులు ఐక్యంగాఅడుగులువేసిరాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా, చాబాల సర్పంచ్ జగదీష్, డీజీహెచ్ఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగ గోపాల్, ఎంఆర్‌పీఎస్ సీనియర్ నేత జెంజిమన్, నాయకులు కావలి మల్లికార్జున, బీజేఎస్ నాయకులు ఎస్.కె.సుబ్రమణ్యంనాయక్, నాయకులు గంజికుంట రామాంజినేయులు, పట్టా ఖాజాపీరా, మన్యం ప్రకాష్, శాంతివర్ధన్, ఉపాధ్యాయులు రంగప్రసాద్, స్వరూప, కుమార్, రెవెన్యూ సిబ్బంది కీర్తి, సురేష్, ఏఎస్ఓ మానస తదితరులు పాల్గొన్నారు.

## కోనాపురం, వెలిగొండ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

-భూ సమస్యల పరిష్కారం కోరుతూ 33 అర్జీలు

ఉరవకొండ, డిసెంబర్ 6 ప్రభాతవార్త



భూమి రికార్డులను పరిశీలిస్తున్న తహశీల్దార్.ఎస్.మహబూబ్‌బాషా

మండల పరిధిలోని కోనాపురం, వెలిగొండ గ్రామాల్లో శుక్రవారం రెవన్యూ సదస్సులు జరిగాయి. కోనాపురం గ్రామంలోని ఆంజినేయస్వామి ఆలయంవద్ద జరిగిన సదస్సులో ప్రజల నుండి భూమి సమస్యల పరిష్కారానికిగాను 28 అర్జీలు అధికారులకు అందాయి. గత ప్రభుత్వం నిర్వహించిన రీ సర్వే తప్పుల తడకగా ఉందని ఉన్న భూమి ఒకటైతే రికార్డుల్లో తక్కువగా నమోదు చేశారని ఇప్పుడు తాము ఇబ్బందులు పడాల్సి వస్తోందని సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని కోరారు. వెలిగొండ గ్రామంలో గ్రామ సచివాలయంవద్ద జరిగిన సదస్సులో భూ సంబంధ సమస్యల పరిష్కారానికై ప్రజల నుండి 5 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఎంపీడీఓ బి.వి.రవిప్రసాద్, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్, మండల సర్వేయర్ ఆర్.డి.రత్నాకర్‌బాబు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ టి.రామకృష్ణ, దేవాదాయశాఖ రెవెన్యూ సదస్సుల మండల ఇంచార్జ్ బి.విజయ్‌కుమార్, వీఆర్ఓలు ప్రహల్లాద, అఖిల్, గ్రామ సర్వేయర్లు వినోద్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలపై అవగాహన పాఠశాల దశ నుంచి నేర్చుకోవాలి

- పర్యావరణ వేత్త డాక్టర్ భాస్కర్ నాయుడు

సత్యసాయి జిల్లా వైద్యము డిసెంబర్ 6 ప్రభాతవార్త



పర్యావరణం పై బడి పిల్లలకు అవగాహన కనిపిస్తున్న దృశ్యం

శ్రీ సత్య సాయి జిల్లా పెదబల్లి గ్రామంలోని ఉదయ్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పర్యావరనం పై అవగాహన అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ పర్యావరణ వేత్త డాక్టర్ భాస్కర నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు ఫారెస్ట్ అన్న పేరులో గల ఆరు అక్షరాలు. ఫుడ్ ఆక్సిజన్ వాటర్ ఎకో సిస్టం సాయిల్ కన్జర్వేషన్ టెంపరేచర్ బ్యాలెన్స్ చేసి భూమిని కాపాడే శక్తి గల ప్రకృతిని విద్యార్థులందరూ కాపాడుకొని పెంచి పోషించాలని సూచించారు. జన్మదిన సందర్భంగా ప్రతి అకేషన్ కు మొక్కలు నాటాలని మొక్కల యొక్క విశిష్టతను తెలియజేశారు. అంతేకాక విద్యార్థులకు మేధాశక్తి పెరగడానికి ప్రాణాయామం సిటప్స్ మరియు త్రిభందనం లాంటి ఆసనాలను నేర్పించారు. కరువు జిల్లాలో చెట్లు అడవులు రక్షించుకుంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా భాస్కర్ నాయుడుకు పాఠశాల ప్రిన్సిపల్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## మండలంలో ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు




రెవెన్యూ సదస్సులో పాల్గోన్న అధికారలు,నాయకులు

ఆత్మకూరు డిసెంబర్ 6 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూసమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ సదస్సులు మెదటగా శుక్రవారం బి,యాలేరు గ్రామంలో ఏర్పాటు చేశారు.ఈ రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని,రెవెన్యూ సదస్సులో వచ్చిన సమస్యలకు పరిష్కారం సూచిస్తామని తహశీల్దార్ లక్ష్మినాయక్ తెలిపారు.ఇందులో అండగల్,రీ సర్వే జాయింట్,ఎల్పిఎం,ఆన్‌లైన్ నందు వన్,బి,రాకపోవడం,రస్తా వివాదములు వంటి పలు సమస్యపై ఆర్జీలు స్వీకరించామని తహశీల్దార్ తెలిపారు.ఈ కార్యక్రమంలోఎంపిడిఓ లక్ష్మినరసింహలు,డిప్యూటి తహశీల్దార్ బాలమ్మ,ఆర్ఐ నాగభూషణ,సిబ్బంది లక్ష్మిదేవి,నాగవేణి నాగేంద్ర,సోమశేఖర్,తెదేపా నాయకులు కన్వీనర్ శ్రీనివాసులు,హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి,బండి పరుశురాం,ఈశ్వరయ్య,పెద్దన్న, తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

శింగనమల, డిసెంబర్ 6 ప్రభాతవార్త

డా.బిఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోకవర్గ పరిధిలోని గార్లదిన్నెలో ఎస్సీ, ఎస్టీ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ రవిరాజు, పంచాయితీ కార్యదర్శి చంద్రశేఖర్, ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు కదిరప్ప, జెమ్మలదిన్నె నాగరాజు, ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి బండారు కుళ్లాయప్ప, కనంపల్లి ఆదెప్ప, ఆంజినేయులు, రామాంజినేయులు, పారిశుద్య కార్మికులు పాల్గొన్నారు.

## ఆర్ఈఎఫ్, ఎస్సీ, ఎస్టీ పోరం ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వర్ధంతి



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

ఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ హెచ్.రామచంద్ర ఎస్సీ, ఎస్టీ పోరం రాష్ట్ర అధ్యక్షులు నేరిమెట్ల ఎల్లన్న ఆర్ఈఎఫ్ రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్ ఎండి నాగభూషణ, రాష్ట్ర స్టీరింగ్ కమిటీ వైస్ చైర్మన్ వలగొండ రామకృష్ణ, రాష్ట్రప్రధాన కార్యదర్శి మీనుగ రామాంజినేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగాన్ని రక్షించాలని, రిజర్వేషన్ వర్గాల హక్కుల కోసం అంబేద్కర్ భావజాలంతో అంబేద్కర్ పోరాట స్పూర్తితో ఉద్యమిస్తామని బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లను కాపాడుతామని ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఓబులేసు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులతోనే భూ సమస్యల పరిష్కారం




రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహశీల్దారు మురళీ కృష్ణ

కదిరి, డిసెంబర్ 6 ప్రభాతవార్త

రెవెన్యూ సదస్సులతోనే భూ సమస్యలు పరిష్కారం అవుతాయని కదిరి తహశీల్దారు మురళీ కృష్ణ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సుల కార్యక్రమాన్ని కదిరి మ డలంలోని ముటుకుపల్లి పంచాయితీ పరిధిలో పవులేపల్లి గ్రామంలో శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా తహశీల్దారు మాట్లాడుతూ.. భూమికి సంబంధించిన సమస్యలు, వివాదాలు, ఇతర రెవెన్యూ అంశాలను ప్రజలు తమ యొక్క సమస్యలను ఈ రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తుల రూపంలో తమ దృష్టికి తీసుకొచ్చి వాటిని పరిష్కరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవ సాయ శాఖ ఏడి సత్యనారాయణ, ఎంపిడిఓ పోలప్ప, సర్వేయర్ ప్రభంజన్‌రెడ్డి, సబ్ రిజిస్ట్రర్ అధికారి కవిత, ఎండోమెంట్ అధికారిలు పాల్గొన్నారు.

## నేడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొననున్న పరిటాల సునీత

రాప్తాడు డిసెంబర్ 6ప్రభాతవార్త

విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా నిర్వహిస్తున్న తల్లిదండ్రులుఉపాధ్యాయుల సమావేశంలో ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొనాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొస్తోందని ఇందులో భాగంగా... రాష్ట్రంలో ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులఉపాధ్యాయుల సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శనివారం ఉదయం 9 గంటలకు రామగిరి మండలం కుంటిమద్ది గ్రామంలోని ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే సమావేశానికి పరిటాల సునీత హాజరు కానున్నారు. అలాగే ఉదయం 11 గంటలకు రాప్తాడులోని ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే సమావేశానికి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక పండుగ వాతావరణంలో ఈ సమావేశాలు జరుగుతున్నాయని.. ఈ సమావేశాల వలన తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులకు కూడా అనేక విషయాలు తెలుస్తాయన్నారు. తమ పిల్లల చదువులు ఎలా కొనసాగుతున్నాయి... అలాగే పాఠశాలలో పరిస్థితులు ఎలా ఉన్నాయన్నది తెలుసుకోవచ్చన్నారు. ఈ సమావేశాల్లో ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులతో పాటు గ్రామ పెద్దలు పూర్వ విద్యార్థులు కూడా పాల్గొని.. ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలో కార్యక్రమం జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు

## భూసమస్యలను రెవెన్యూ సదస్సుల్లో పరిష్కరించుకోండి

- తహశీల్దార్ నారాయణస్వామి




రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహశీల్దార్ నారాయణస్వామి

ముదిగుబ్బ, డిసెంబర్ 6 ప్రభాతవార్త

గ్రామాల్లో దీర్ఘకాలికంగా నెలకొన్న భూ సమస్యలను ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుల్లో పరిష్కరించుకోవాలని తహశీల్దార్ నారాయణస్వామి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో భాగంగా శుక్రవారం స్థానిక ఆర్డీటి కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బిజెపి మండల కన్వీనర్ సోముల ప్రకాష్, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి రమేష్‌బాబు, టిడిపి పట్టణ క్లస్టర్ ఇన్‌చార్జ్ మనోహర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతులను రైతులు తహశీల్దార్ నారాయణస్వామికి అందచేశారు. భూ సమస్యలపై తహశీల్దార్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా భూములు వుండి నేటికి పాసుపుస్తకాలు పొందని వారు అదేవిధంగా 1బి అడంగల్, చేర్పులు, మార్పులు, గ్రామాల్లో రహదారుల సమస్య, తదితర వాటిపై రైతులకు వివరించారు. మీ భూమి మీ హక్కు అనే దానిపై ప్రజలకు వివరిస్తూ ఎవరికైనా భూ సమస్యలు వుంటే రెవెన్యూ సదస్సులో పరిష్కరించుకోవచ్చని ఆయన తెలియచేశారు. నేటి నుండి జనవరి 8 వరకు జరిగే రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

దాదాపు వందకు పైగా భూ సమస్యలపై అర్జీలు ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ మనోహర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కస్తూరిబాయి కాలనీలో ప్రభుత్వ భూములను దర్గాగా కబ్జా చేశారని అటువంటి వాటిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా గత ప్రభుత్వంలో ఒక ఉన్నతాధికారి ఇష్టానుసారంగా ఫేక్ పట్టాలు పంపిణీ చేశారని అటువంటి వారిపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు భూ సమస్యలపై తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. గత ఐదు సంవత్సరాలుగా రిజిస్ట్రేషన్ కాకుండా 22ఎలో భూములను చేర్చారని వీటిపై అనేకమార్లు వినతిపత్రాలు అందించిన ఎటువంటి ఫలితం లేకుండా పోయిందన్నారు. 22ఎలో చేర్చడం వల్ల ఎటువంటి క్రమ విక్రయాలు జరగలేదని వాటి వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడిందన్నారు. అదేవిధంగా రైతులు బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకోవాలన్నా చిన్నపాటి రైతులు ఇళ్లలో వున్న పిల్లలకు పెళ్లిళ్ల చేద్దామనుకున్నా భూములు రిజిస్ట్రేషన్ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ఉన్నతాధికారులు వీటిపై చర్యలు తీసుకుని సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలని ఆయన కోరారు.

## ఆర్‌డిటి సెంట్రల్ జోన్ లెవెల్ సాఫ్టాబాల్ విజేతలు



సెంట్రల్ జోన్ లెవెల్ సాఫ్టా బాల్ విజేతలు

బుక్కరాయసముద్రం డిశంబర్ 6 ప్రభాతవార్త

ఆర్డిటి సౌజన్యంతో సెంట్రల్ జోన్ లెవెల్ సాఫ్బాల్ రూరల్ లీగ్ ఛాంపియన్షిప్ 2024 పోటీలు డిశంబర్ 5,6 ఆర్.డి,టి అనంత క్రీడా మైదానం లో జరిగాయి.ఈ లీగ్ పోటీలకు జిల్లాలోని నాలుగు జోన్ల నుండి విన్నర్,రన్నర్ 8 టీములు పోటీపడ్డాయి.ఈ పోటీలలో బుక్కరాయసముద్రం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన క్లబ్ జట్టు ఆడిన అన్ని మ్యాచ్లల్లో విజయం సాదించి ఫైనల్‌కు అర్హత సాదించారు.ఫైనల్ నందు కనగానపల్లి సాఫ్బాల్ క్లబ్ జట్టును 2=0 పరుగుల తేడాతో విజయం సాదించి విజేతగా నిలిచారు.ఈ సందర్బంగ ఆర్డిటి గ్రాస్ రూట్ లెవెల్ కోఆర్డినేటర్ వంశీకృష్ణ చేతులమీదుగా మెడల్స్ విన్నర్స్‌కప్‌ను అందుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్బంగ ఆయన మాట్లడుతూ బుక్కరాయసముద్రం క్లబ్ జట్టు ఆడిన ప్రతి మ్యాచ్‌లోను చక్కటి సమన్వయంతో క్రీడాకారులందరూ అద్బుతమైన ప్రతిభను కనబరిచారని ఇదే ఆట తీరును ప్రదర్శించి రాష్ట్ర,జాతీయ స్థాయిలో ప్రతిబ కనపరచాలన్నారు.వారిచేతుమీదుగా పిడి గోపాల్‌రెడ్డి ,సింహాద్రి,రాజు కెప్టెన్ మెమొంటోను అందుకున్నారు .ప్రధానోపాధ్యాయులు వసుందర క్రీడాకారులను అభినందించారు.

## డా.బిఆర్.అంబేద్కర్‌కు ఘన నివాళులు



డా.బిఆర్.అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ సృష్టికర్త పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దళితుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టినటువంటి మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఎస్సీ సెల్ నగర ప్రధాన కార్యదర్శి చెర్రోళ్ల రామాంజినేయులు అన్నారు. అనంతపురం నగరంలో శుక్రవారం 68వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వైకుంఠం ప్రభాకర్‌చౌదరి సూచనల మేరకు డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ నగర ప్రధాన కార్యదర్శిచిర్రోళ్ల రామాంజినేయులు అంగన్‌వాడీ నగర అధ్యక్షురాలు సుజాతమ్మ మాట్లాడుతూ.. దళిత బిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం కోసం అనగారిన వర్గాలకు ప్రధానాయుధంగా బాబాసాహెబ్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జెయం.బాషా, మాజీ కార్పొరేటర్ జానకీ, టిఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరివాటి వన్నూరు, టిడిపి నగర కార్యదర ఇశ సున్నం శ్రీనివాసులు, ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు విజయకుమార్‌బాబు, అంజి, లక్ష్మయ్య, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో విధులు నిర్వర్తించండి

- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పి చైర్మన్ బోయగిరిజమ్మ

అనంతపురం సిటీ, డిసెంబర్ 6 ప్రభాతవార్త

ఉద్యోగులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ సూచించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉద్యోగులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత ఇటీవల బదిలీలపై వచ్చిన ఉద్యోగులను పరిచయం చేసుకున్నారు.

ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ మ్మ మాట్లడుతూ.. ప్రతి ఉద్యోగి సమయపాలనపాటించాలని సూచించారు. ప్రజలతోపాటు ఉద్యోగులు తమ సమస్యల కోసం జిల్లా పరిషత్‌కు వస్తుంటారని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. కార్యాలయ వేలల్లో తప్పనిసరిగా తమకార్యాలయాల్లో ఉండాలని ఆదేశించారు. పరిసరాల శుభ్రతకు ప్రాముఖ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని నెలలో ఒకసారి కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రం చేసేందుకు ఉద్యోగస్తులంతా శ్రమదానం చేపట్టాలని ఆమె సూచించారు.

కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సిఇఓ వెంకట సుబ్బయ్యతోపాటు కార్యాలయ ఏఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

## బెగ్గింగ్ ఎగనెస్ట్ డే, పిల్లలు క్రమశిక్షణ, చదువు, ఎలా ఉండాలన్న దానిపై అవగాహన



మాట్లాడుతున్న శివ ప్రసాద్ యాదవ్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

అనంతపురం బాలసదనం, శిశు గృహంలో డిఎల్ఎస్ఎ కోర్టు శివ ప్రసాద్ యాదవ్ జడ్జ్ ముఖ్య అతిథిగా వచ్చి పిల్లలతో చైల్డ్ బెగ్గింగ్‌ఎగెనెస్ట్ డే గురించి, పిల్లలు క్రమశిక్షణ, చదువు, ఎలా ఉండాలని విషయాలపై పిల్లలకు అవగాహనలు తెలపడం జరిగింది.

జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ డా.బిఎస్.శ్రీదేవి మాట్లాడుతూ.. బాల సదనంలో పిల్లలు ఏ విధంగా ఉంటారని పిల్లలు అన్ని రంగాలలో ముందుంజలో ఉంటారని వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని అవసరాలు ప్రభుత్వం ద్వారా కల్పిస్తామన్నారు. సిడబ్ల్యూసి చైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, కమిటీ ముందుకు ఇంటి నుంచి పారిపోయిన పిల్లలు, బిక్షాటన చేస్తూ ఉన్న పిల్లలు, చెత్త కుప్పల్లో అప్పుడే పుట్టినపిల్లలు వారికి బాలసదనం, శిశు గృహంలో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి డిసిపిఓ మంజునాథ్, డిస్టిక్ చైల్డ్ కోఆర్డినేటర్ కృష్ణకుమారి, శిశు గృహ మేనేజర్ దీప్తి, చిల్డ్రన్ సూపరింటెండెంట్ నేతాజీ, బిడిసిపియు యూనిట్ నుండి సోషల్ వర్కర్ వసంత లక్ష్మి, ఔట్‌ఇచ్ వర్కర్ రమాదేవి, సిహెచ్ఎల్ నుంచి నిర్మల సుహాసిని, చిల్డ్రన్ హోమ్ సిబ్బంది, శిశు గృహ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆవులను అపహరించి తరలిస్తున్న వ్యక్తుల అరెస్ట్



అదుపులోకి తీసుకున్న నిందితులను చూపుతున్న దృశ్యం

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని గన్నెవారిపల్లికాలనీకి చెందిన కుళ్లాయప్ప అనే వ్యక్తికి చెందిన ఆవులను అపహరించి తరలిస్తున్న నిందితులను శుక్రవారం అరెస్ట్ చేసినట్లు రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. సిఐ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి.

గన్నెవారిపల్లికాలనీలోని కుళ్లాయప్పకు చెందిన 1.20 లక్షల విలువ చేసే 4 ఆవులను అపహరించి అశోక్‌లేలాండ్ వాహనంలో తరలిస్తుండగా అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి ఇందుకు కారకులైన తాడిపత్రికి చెందిన దూదేకుల నబీ, బాష, విజయకుమార్, నార్పలకు చెందిన పెద్దన్న, కుళ్లాయస్వామి, డావీద్‌లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 4 ఆవులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## దళిత, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ వర్ధంతి



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

దళిత, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ సర్కిల్‌లోని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతదేశంలో నివసించే ప్రతి పౌరుడు సమానత్వంగా స్నేహపూర్వకంగా జీవించాలని 2 సంవత్సరాల పాటు అహర్నిశలు తమ మేదస్సుతో ప్రపంచ దేశాల్లో కన్నా అత్యంత ప్రజాస్వామ్య దేశంగా గుర్తింపు పొందే విధంగా రాజ్యాంగాన్ని రచించారని వారు ఆయన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు ఎంపి పుల్లయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవియాదవ్, ఎంఆర్‌పిఎస్ పట్టణ అధ్యక్షులు రాజారత్నం, సాల్వేముల సూరి, శ్రీరాములు, ఉమాగౌడ్, రమణ, నాగేంద్ర, రామకృష్ణ, ఆంజనేయులు, చెన్నప్ప, రామాంజినేయులు, ఓబుళపతి, సూరి, కుళ్లాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

## బళ్లారి ఆస్పత్రిలో మరణ మృదంగం

- మరో బాలింత మహిళ మృతి....

5కు చేరిన బాలింతల మృతుల సంఖ్య

బళ్లారి, డిశంబర్06, ప్రభాతవార్త



మృతిచెందిన సుమయభాను (ఫైల్ ఫోటో)

నగరంలోని జిల్లా ఆస్పత్రిలో కాన్పుకై వచ్చి సిజేరియన్ ద్వారా కాన్పు చేసిన అనంతరం బాలింత మహిళల ఆరోగ్యం క్షీణించడంతో వారిని బిమ్స్ ఆస్పత్రికి చేర్చిన తర్వాత మృతిచెందిన బాలింతల సంఖ్య 5కు చేరింది. ఇప్పటికే నలుగురు మృతిచెందగా, గురువారం రాత్రి మరొక బాలింత మహిళ మృతిచెందారు. దీంతో మృతురాలి భర్త, కుటుంబ సభ్యుల ఆర్తనాదాలతో ఆస్పత్రి ప్రాంగణం శోకసంద్రమయ్యింది. జిల్లా ఆస్పత్రిలో నవంబర్ 10వ తేదీన ఏడుగురు బాలింత మహిళల కాన్పు జరిగింది. వారి ఆరోగ్యంలో హెచ్చు తగ్గులు కనిపించడంతో వారిని బిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స కొనసాగించారు. నవంబర్ 12వ తేదీన నందిని, లలితమ్మ అనే బాలింత మహిళలు మృతిచెందారు. నవంబర్ 20న రోజా అనే మహిళ కూడా కన్నుమూశారు. అనంతరం నవంబర్ 23న ముస్కాన్ అనే మహిళ మృతిచెందగా, గురువారంనాడు కూడ్లిగికి చెందిన అబ్దుల్‌రహమాన్ భార్య సుమయాభాను(25) బిమ్స్ ఆస్పత్రిలో మృతిచెందారు. మిగిలిన ఇద్దరు ఇప్పటికే డిశ్చార్జి అయ్యారు. కిడ్నీ సమస్యలు తలెత్తడంతో సుమయాభాను నిత్యం డయాలసిస్ చేస్తుండేవారు. ఆరోగ్యం క్షీణించడంతో 23 రోజుల అనంతరం ఆమె మృతిచెందినట్లు ఆస్పత్రి వైద్యాధికారులు తెలిపారు. దీంతో ఆస్పత్రి వద్ద సుమయాభాను కుటుంబానికి మద్దతు నిలిచి వైద్యుల నిర్లక్ష్యం ఎత్తి చూపుతూ పలు సంఘ సంస్థలకు చెందిన పదాధికారులు, రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలు బిమ్స్ వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. మృతురాలి కుటుంబానికి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో 100 మందికి పైగా బాలింతల మృతి

- సీబీఐ దర్యాప్తుకు శ్రీరాములు డిమాండ్



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలింత మహిళలను పరామర్శిస్తున్న మాజీ మంత్రి బి.శ్రీరాములు

బళ్లారి, డిశంబర్06, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో చేరిన అనేకమంది బాలింత మహిళల ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్నారని, ఈ సంవత్సరం వంద మందికిపైగా బాలింత మహిళలు మృతిచెందారని, దీనిపై సీబీఐ చేత సమగ్ర దర్యాప్తు చేపట్టాలని మాజీ ఆరోగ్యశాఖ మంత్రి బి.శ్రీరాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని జిల్లా ఆస్పత్రిలో కాన్పుకై చేరి పరిస్థితి విషమించడంతో బిమ్స్ ఆస్పత్రిలో చేర్చగా గురువారం రాత్రి సుమయాభాను అనే మహిళ మృతిచెందడంతో శుక్రవారంనాడు స్థానిక జిల్లా ఆస్పత్రి ప్రశూతివార్డును సందర్శించి మహిళా రోగుల్ని పరామర్శించి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. గత నవంబర్ 9వ తేదీ నుంచి 11వ తేదీల్లో నలుగురు బాలింత మహిళలు మృతిచెందారు. గురువారంనాడు మరొక మహిళ మృతిచెందడం తీవ్ర ఆందోళనకరమని చెప్పారు. బళ్లారిలోనే కాదు, గత మార్చి నుంచి తుమ్మకూరు, దావణగెరె, సింధనూరు తదితర చోట్ల వంద మందికి పైగా బాలింత మహిళలు మరణించారని ఆరోపించారు. ఈ స్థాయిలో బాలింత మహిళలు మృతిచెందినా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దినేష్ గుండురావు సందర్శించి పరిశీలన జరపలేదని, బాధ్యతగా బళ్లారి ఆస్పత్రికి వచ్చి చూడాల్సి ఉందని, బెంగళూరులో కూర్చొని అక్కడే ప్రపంచం చూస్తున్నట్లుగా ఉందని, బాలింతల చావుకు కారణం ఏమిటని ఆరోగ్యమంత్రి తెలుసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎవరిది తప్పు అని చెప్పమంటారు, ఎనిమిది నెలలుగా మృతుల కేసులు నమోదవుతున్నాయి. తనిఖీ జరిపిన అధికారులు గ్లూకోజ్ నుంచి బాలింత మహిళలు మృతిచెంది ఉండొచ్చని నివేదిక ఇస్తున్నారు. అలాగైతే గ్లూకోజ్ కంపెనీపై ఎటువంటి చర్యలు తీసుకున్నారని శ్రీరాములు ప్రశ్నించారు. నిషేధం విధించిన కంపెనీ సరఫరా చేసిన గ్లూకోజ్‌ను మళ్లీ బళ్లారి ఆస్పత్రికి సరఫరా ఎలా జరిగిందని, దీని వెనుక ఎవరున్నారని ప్రశ్నించారు. తక్షణమే ఆరోగ్యశాఖ మంత్రి రాష్ట్రంలోని అన్ని ఆస్పత్రులకు భేటీ చేసి చూడాలని, మృతిచెందిన వారికి రూ.1 కోటి పరిహారం చెల్లించాలన్నారు. తాను ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్నప్పుడు తల్లి-బిడ్డ సురక్షత ప్రమాణంలో రెండోస్థానంలో ఉన్న కర్ణాటక రాష్ట్రం ఇప్పుడు చివరి స్థానానికి చేరుకున్నదన్నారు. దీనికి కారణం ఏమిటన్నది ప్రశ్నించిన ఆయన, వైద్యుల కొరత కూడా ఉన్నదని, రాష్ట్ర ప్రభుత్వం ఈ నేపథ్యంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నదని చెప్పారు. జిల్లా ఇన్‌చార్జి జమీర్‌అహ్మద్‌ఖాన్ అన్ని చోట్ల సంచరించి, ప్రజల ఆస్తుల్ని వక్ఫ్ ఆస్తులుగా చేస్తున్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఉండి వ్యర్థమేనని, ఆయనను జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఎందుకు కొనసాగిస్తున్నారని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.

## రిజర్వేషన్ వర్గీకరణ జారీలోకి తీసుకురావాలంటూ మాదిగ దండోరా సమితి డిమాండ్

బళ్లారి, డిశంబర్06, ప్రభాతవార్త

మాదిగ దండోరా జాతీయ నాయకులు మందాకృష్ణ మాదిగ 30 సంవత్సరాల నిరంతర పోరాటం ఫలితంగా గత ఆగస్టు 1వ తేదీ నుంచి సుప్రీంకోర్టు ఎస్సీ అంతర్గత రిజర్వేషన్ వర్గీకరణను ఆయా రాష్ట్రాలు అంగీకరించి జారీలోకి తేవాలని తీర్పునిచ్చిందని, అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రభుత్వం రిజర్వేషన్‌ను జారీలోకి తీసుకురావడంలేదని మాదిగ దండోరా రిజర్వేషన్ పోరాటసమితి రాష్ట్ర అధ్యక్షులు జి.నరసప్ప, ఉపాధ్యక్షులు ఎ.కె.హులుగప్పలు ఆరోపించారు. నగరంలో పత్రికాభవన్‌లో శుక్రవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడారు. అంతర్గత రిజర్వేషన్ వర్గీకరణ జారీలో జాప్యం చేస్తే మాదిగలు ఒక్కటై సీఎం సిద్ధరామయ్య సొంత క్షేత్రమైన వరుణ అసెంబ్లీ క్షేత్రం నుంచి పాదయాత్ర ద్వారా విధానసౌధను ముట్టడిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు జరిగే సందర్భం వస్తే ఎస్సీ జాబితాలో ఉన్న తమ మాదిగ సముదాయానికి చెందిన సీనియర్ నాయకుడు కె.హెచ్.మునియప్పకు ముఖ్యమంత్రి పదవిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో మాదిగ దండోరా రాష్ట్ర వక్త కత్తి వెంకటేష్, యువ విభాగం ప్రధాన కార్యదర్శి ప్రసాద్, సంఘటిత కార్యదర్శి యు.వీరాస్వామి, జిల్లాధ్యక్షులు ఎ.నెట్టెప్ప, ఎం.బసవరాజ్, సన్నహొన్నూరప్ప, రాజా, దుర్గేష్, విజయకుమార్, సిరివార ఎర్రిస్వామి, సండూరు అంజినప్ప, బళ్లారి తాలూకా అధ్యక్షులు సుంకప్ప ఎర్రగుడి, జిల్లాలోని వివిధ తాలూకాల అధ్యక్షులు, పదాధికారులు పాల్గొన్నారు.

## పోస్టల్ సేవలపై ర్యాలీ

కదిరి, డిసెంబర్ 6 ప్రభాతవార్త

పోస్టల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కదిరి సబ్ డివిజన్ తపాల ఇన్స్‌పెక్టర్ గోవర్దన్ నాయక్ ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అడపాల వీధి, అమీన్‌నగర్, గాంధీ నగర్, పుర వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ పోస్టాఫీస్ సేవలపై కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి అందజేశారు. ఈ సందర్బంగా తపాల ఇన్స్‌పెక్టర్ గోవర్దన్ నాయక్ మాట్లాడుతూ.. భీమా, ఆర్‌పిఎల్, ఐపిఎల్ఐ తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్ ఇవ్వడంతో సుకన్య సంవృద్ది యోజన, ఆర్‌డిఎస్‌బి, ఎస్‌బిఆర్ఎం సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

